పంచాయతీ ట్రాక్టర్ మాయం!

- రామారావుపల్లెలో మూడేండ్ల క్రితం పల్లె ప్రగతి కింద కొనుగోలు
- నిబంధనలకు విరుద్ధంగా షోరూమ్‌కు ఎక్స్ఛేంజ్
- వార్డు సభ్యురాలి పేరున మరో ట్రాక్టర్ కొనుగోలు
- కిస్తీలు చెల్లించకపోవడంతో వాహనం సీజ్
- ప్రస్తుతం అద్దె ట్రాక్టర్ దిక్కే.. నెలకు రూ.5వేల చెల్లింపు

సాధారణంగా ఏదైనా వాహనంపై రుణబకాయి ఉంటే ఇతరుల పేరు పైకి ట్రాన్స్‌ఫర్ చేయడం అసాధ్యం. రుణం మొత్తం చెల్లించిన తర్వాతనే సంబంధిత బ్యాంకు ఎన్‌వోసీ, ఫాం-35 మంజూరు చేస్తుంది. వీటి ఆధారంగానే వాహన ఆర్సీ నుంచి ఫైనాన్స్ పేరు తొలగించిన తర్వాతనే ఇతరుల పేరుపైకి వాహనం రిజిస్ట్రేషన్ అవుతుంది. కానీ, రామారావుపల్లిలో గ్రామ పంచాయతీ పేరున ఉన్న ట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇతరులపైకి మారిపోయింది. రుణబకాయి ఉన్న పాత ట్రాక్టర్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం, కొత్త ట్రాక్టర్ తేవడం, అది కూడా కిస్తీలు చెల్లించకపోవడంతో జప్తు కావడం ఎన్నో విమర్శలకు తావిస్తున్నది.

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 2: మెట్‌పల్లి మండలం రామారావుపల్లె గ్రామపంచాయతీ పేరున 2019 డిసెంబర్‌లో పల్లె ప్రగతి కింద 24 హెచ్‌పీల సామర్థ్యమున్న ట్రాక్టర్ (మహీంద్ర జీవో 245) కొనుగోలు చేశారు. దీంతోపాటు ట్రాలీ, ట్యాంకర్ కొన్నారు. అందుకు ₹7,13,500 వెచ్చించారు. మల్లాపూర్ మండలం ముత్యంపేట ఇండియన్ బ్యాంకు నుంచి ₹5లక్షలు

గ్రామ పంచాయతీ ట్రాక్టర్(ఫైల్)

రుణం మంజూరు కాగా, ₹2,13,500 వాటాధనం చెల్లించారు. దీంతో 'గ్రామపంచాయతీ రామారావుపల్లె' పేరున టీఎస్21టీ 6360 నంబరుతో రవాణా శాఖ ద్వారా ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ చేశారు. అలాగే ఈ ట్రాక్టర్‌కు 'ఇండియన్ బ్యాంకు ముత్యంపేట' ద్వారా రుణం మంజూరు చేసినట్టు ఆర్సీలో నమోదు చేశారు. ఈ ట్రాక్టర్‌ను దాదాపు రెండేళ్ల పాటు పారిశుధ్య పనులతో పాటు మొక్కలకు నీళ్లు పోసేందుకు ఉపయోగించారు. ఇండియన్ బ్యాంకుకు సైతం అప్పటి దాకా జీపీ నిధుల నుంచి కిస్తీలు చెల్లించారు.

అనుమతిలేకుండానే ఎక్స్ఛేంజ్

2022 నవంబర్‌లో ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే అప్పటి సర్పంచ్‌తో పాటు కార్యదర్శి సంబంధిత ట్రాక్టర్‌ను మెట్‌పల్లిలోని మహీంద్ర షోరూమ్‌లో ట్రాక్టర్‌ను ఎక్స్ఛేంజ్ చేసి, ఎక్కువ సామర్థ్యమున్న మరో ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. దీనిని ఒకటో వార్డు సభ్యురాలైన పులి భాగ్య పేరున కొన్నారు. షోరూమ్‌కు సుమారు ₹3లక్షలు చెల్లించాల్సి ఉండగా, కొత్త ట్రాక్టర్‌పై ₹5లక్షల లోన్ తీసుకున్నారు. అదనంగా ఉన్న ₹2లక్షలను షోరూమ్ యాజమాన్యం సర్పంచ్‌కు చెల్లించారు. దీంతో 2023 జనవరిలో ట్రాక్టర్‌ను వార్డు సభ్యురాలి పేరున టీఎస్21సీ టీఆర్9447 నంబరుతో టీఆర్(టెంపరరీ రిజిస్ట్రేషన్) చేశారు. ఈ ట్రాక్టర్‌నే గ్రామపంచాయతీ పారిశుధ్య పనులకు వినియోగిస్తూ వచ్చారు.

ఉన్నది సీజ్.. అద్దె ట్రాక్టరే దిక్కు

కొత్త ట్రాక్టర్‌పై అదనంగా తీసుకున్న ₹2లక్షల నుంచే మూడు కిస్తీలు మొత్తం ₹1,36,800 చెల్లించారు. పాలకవర్గం పదవీకాలం ముగియడంతో కిస్తీలు చెల్లించడం ఆపేశారు. దీంతో వార్డు సభ్యురాలికి ఫైనాన్స్ సంస్థ నోటీసులు జారీ చేసి, మూడు నెలల క్రితం ట్రాక్టర్‌ను జప్తు చేసింది. అప్పటి నుంచి అద్దె ట్రాక్టరే దిక్కయింది. నెలకు ₹5వేలు చెల్లిస్తూ పారిశుధ్య పనులకు వినియోగించడం విస్మయం కలిగిస్తున్నది. కాగా, ఎక్స్ఛేంజ్ చేసిన ట్రాక్టర్‌పై ఇండియన్ బ్యాంకులో ₹2,12,000 వరకు రుణ బకాయి చెల్లించాల్సి ఉంది.

పేరు బదిలీ ఎలా అయిందో తెలియదు

షోరూమ్‌కు బదిలీ చేసిన పంచాయతీ ట్రాక్టర్‌పై ఇండియన్ బ్యాంకులో బకాయి ఉంది. బ్యాంకు నుంచి ఎన్‌వోసీ తీసుకోలేదు. ఆర్సీలో పంచాయతీ కార్యదర్శిగా నా ఫొటోనే ఉన్నది. బ్యాంకు ఎన్‌వోసీ లేకుండా, నేను ఫొటో దిగకుండానే గ్రామపంచాయతీ పేరున ఉన్న ట్రాక్టర్ పేరు ఎలా బదిలీ అయ్యిందో అర్థం కావడం లేదు. షోరూమ్ యాజమాన్యాన్ని ఈ విషయంపై నిలదీయగా, గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను అప్పగిస్తామన్నారు.

- సౌజన్య, పంచాయతీ కార్యదర్శి (రామారావుపల్లె)

బాధ్యులకు నోటీసులు జారీ చేస్తాం

రామారావుపల్లె గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు మా బ్యాంకు నుంచి ₹5 లక్షల రుణం మంజూరు చేశాం. ఇంకా ₹2.12 లక్షల పైచిలుకు చెల్లించాల్సి ఉంది. మేం బ్యాంకు నుంచి ఎలాంటి ఎన్‌వోసీ, ఫాం35 ఇవ్వలేదు. బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడి బాధ్యులకు నోటీసులు జారీ చేస్తాం.

- నరేశ్, ఇండియన్ బ్యాంకు మేనేజర్, ముత్యంపేట శాఖ

తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల/జగిత్యాల రూరల్/మెట్‌పల్లి రూరల్/కోరుట్ల రూరల్/సారంగాపూర్/ వెల్గటూర్/కొడిమ్యాల/ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2: జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాల ఆవశ్యకతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. జిల్లా కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్టు స్వప్న, స్వరూపారాణి, కౌన్సిలర్ లక్ష్మణ్, ఆర్పీలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని పార్థ ప్రసూతి, పిల్లల దవాఖానలో బాలింతలు, పేషెంట్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తాటిపాముల వినోద్‌కుమార్, సభ్యులు డాక్టర్ అంకం అరుణ, లక్ష్మణ్, డాక్టర్ చంద్రమోహన్, రాజేందర్, బాపురెడ్డి, వడ్లగట్ట శంకర్, శ్రీరాముల సుదర్శన్, గుండెటి గంగాధర్, దోపటి దేవదాస్, వడ్లగట్ట గోపి పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమదీబేగం, వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్లు శారద, పద్మ, పూలమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కోరుట్ల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్

సారంగాపూర్: మండల కేంద్రంలో గర్భిణికి సీమంతం చేస్తున్న సీడీపీవో, ఐసీడీఎస్ అధికారులు

సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ సీడీపీవో వాణిశ్రీ, సఖీ అడ్మిన్ మనీల, వైద్యాధికారి శివకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లత, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, విజయలక్ష్మి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. వెల్గటూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సరిపురం తిరుపతి, నోముల వెంకటరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం స్వరూప, ఆయా పద్మ, ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వైద్యురాలు మాధవి, ఏఎన్ఎం భవాని, అంగన్‌వాడీ టీచర్లు త్రివేణి, పద్మావతి, నీలిమ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలం సర్వాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు శాంత, మధుమతి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్‌పై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి

జగిత్యాల, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇన్నోవేషన్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి కార్యదర్శులకు సూచించారు. పట్టణంలోని జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఇన్నోవేషన్ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నూతన ఆవిష్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారు చేసి ఆవిష్కర్త పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నంబరు, ఇతర వివరాలను 100 పదాలకు మించి రాసి పంపాలన్నారు. ఆవిష్కరణకు సంబంధించి నాలుగు ఫొటోలు, ఆవిష్కరణ వీడియో (రెండు నిమిషాల వ్యవధి)ను వాట్సాప్ నంబర్ 9100678543కు ఈనెల 9లోగా పంపాలని సూచించారు. ఉత్తమ ఆవిష్కరణలను 15న జిల్లా కేంద్రంలో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జలేందర్, డిప్యూటీ సీఈవో రఘువరన్, డీఆర్డీవో సంపత్ రావు, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, ఆగస్టు 2: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఈనెల 7న నిర్వహించే అఖిల భారత ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేశ్ కోరారు. పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నల్ల వెంకటేశ్వర్, గంగం జల, ముకేష్‌కన్న, వరద సాయి, ఎలగందుల రవి, రమేశ్, గంగాధర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

పెగడపల్లి, ఆగస్టు 2: ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. పెగడపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం స్వచ్ఛ భారత్ మిషన్ ఓడీఎఫ్ ప్లస్ సుస్థిరతపై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో అనిల్‌కుమార్, ఎఫ్ఏ రవికుమార్, కారోబార్ స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఏవో, ఏఈవోలతో కలెక్టర్ సమీక్ష

జగిత్యాల టౌన్, ఆగస్టు 2: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రాప్ బుకింగ్ పూర్తి స్థాయిలో చేయాలని, మండలాల వారీగా సోయా, వరి సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు లేకుంటే యూరియా దిగుమతికి ఇబ్బంది కలుగుతుందన్నారు. డీఏవో కల్పన, హార్టికల్చర్ జిల్లా అధికారి ప్రతాప్‌సింగ్, డీపీవో రఘువరన్,తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల, ఆగస్టు 2, (నమస్తే తెలంగాణ): తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జగిత్యాల పాత్రికేయులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు, పాత్రికేయులు టీవీ సూర్యం, అలుగునూరి ప్రదీప్ కుమార్, రాగుల గోపాల చారి, కొత్తూరి మహేశ్ కుమార్, బొడ్డుపెల్లి అంజయ్య, గూడ మల్లారెడ్డి, పన్నాల కమలాకర్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి, ఎల్లాల రాజేందర్ రెడ్డి, సందీప్ రావు, గడ్డల హరికృష్ణ, దేవేందర్, వేణుగోపాల్, శ్రీధర్ రావు, జహీరొద్దీన్, మదన్, నరేశ్, ప్రసాద్, రంజిత్, జిల్లా సత్యం, ఆనంద్, లక్ష్మణ్ హనుమంత్ పటేల్, సత్యనారాయణ గౌడ్, సట్ల శ్రీనివాస్, హరీశ్ గౌడ్, ఎస్ రవి, రాజేశ్, రాజ్‌కుమార్, బండ స్వామి, తదితరులు పాల్గొన్నారు

రైతులకు వెంటనే వ్యవసాయ సర్వీస్ కనెక్షన్

జగిత్యాల, ఆగస్టు 2: రైతులకు వెంటనే వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని జగిత్యాల ఎస్ఈ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 1854 సర్వీసులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా పొలం బాట కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన కొండగట్టు ఆలయ ఈవో

జగిత్యాల, ఆగస్టు 2, (నమస్తే తెలంగాణ): కలెక్టర్ సత్యప్రసాద్‌ను కొండగట్టు ఆలయ నూతన ఈవో రామకృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. అలాగే, స్వామి వారి శేషవస్త్రంతో పాటు ప్రసాదం అందజేశారు. కాగా, కొండగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈవోకు కలెక్టర్ సూచించారు.

మాజీ మంత్రి పరామర్శ

ధర్మపురి/గొల్లపల్లి, ఆగస్టు 2: బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన బీర్సూరి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అలాగే, గ్రామానికి చెందిన గుడిపాటి శ్రీనివాస్, గాజుల శంకర్‌గౌడ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గడ్డం శ్రీనివాస్ తండ్రి రాములు, బొంకూర్‌లో రేషన్ డీలర్ దేవనంది కాంతారావు, మల్లన్నపేటలో గాదం సురేశ్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట చెందోలి ప్యాక్స్ అధ్యక్షుడు వెంకటమాధవ రావు, మాజీ జడ్పీటీసీ జలందర్, మాజీ ఎంపీపీ శంకరయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హన్మాండ్లు, తదితరులున్నారు.

స్వచ్ఛ మెట్‌పల్లిగా తీర్చిదిద్దాలి

మెట్‌పల్లి, ఆగస్టు 2: స్వచ్ఛ మెట్‌పల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు

మారుతీనగర్, ఆగస్టు 2: మెట్‌పల్లి శివారులోని మహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢం ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని మహిళలు, భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం, గాజులు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి, ఆగస్టు 2: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రిని శుక్రవారం మెట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డా. రాణవేని సత్యనారాయణ, ద్యావనపల్లి రాజారాం, చంద్రశేఖర్‌రావు, పురుషోత్తం, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ఆగస్టు 2: రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. కోరుట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

చిన్నారిపై వీధి కుక్కదాడి

కొడిమ్యాల, ఆగస్టు 2: కొండాపూర్‌కు చెందిన చిన్నారి పిట్టల చైత్రపై శుక్రవారం వీధి కుక్క దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. కాగా, కుటుంబసభ్యులు ఓ ప్రైవేట్ క్లీనిక్‌లో వైద్యం చేయించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, ఆగస్టు 2: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతే శ్రీరామరక్ష అని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ సూచించారు. పెంబట్ల గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులు

జగిత్యాల, ఆగస్టు 2: తల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులేనని ఆర్డీవో, వయోవృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ పేర్కొన్నారు. ఆర్డీవో చాంబర్‌లో శుక్రవారం జిల్లాకు చెందిన వయోవృద్ధులైన తల్లిదండ్రులు నిరాదరణకు గురిచేస్తున్న తమ కుమారులు, కోడళ్లపై సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ద్వారా ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.

జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి ముదిరాజ్

కొడిమ్యాల, ఆగస్టు 2: నల్లగొండ గ్రామానికి చెందిన రేగుల తిరుపతి ముదిరాజ్‌ను జిల్లా జేఏసీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పులి నర్సయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

హోటళ్లలో తనిఖీలు

కథలాపూర్, ఆగస్టు 2: మండల కేంద్రంలోని రెండు హోటళ్లు, సిరికొండలోని ఒక హోటల్‌లో జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష శుక్రవారం తనిఖీలు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన తినుబండరాలు విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.

కమిషనర్‌కు వినతి

కోరుట్ల రూరల్, ఆగస్టు 2: పట్టణంలోని 33వ వార్డులో వీధి కుక్కల బెడద తీవ్రగా ఉందని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంఐఎం పట్టణాధ్యక్షుడు రఫీయొద్దీన్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట వార్డు ప్రజలు, తదితరులున్నారు.

హెల్త్‌కార్డుల పంపిణీ

కోరుట్ల రూరల్, ఆగస్టు 2: కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులకు రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు సలహా మండలి సభ్యులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీ రాజ్‌కుమార్ శుక్రవారం హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు తోట ఆంజనేయులు, న్యాయవాదులు ఆడెపు వినోద్, కట్కం రాజేంద్రప్రసాద్, సురేశ్, కస్తూరి రమేశ్, ప్రేమ్‌కుమార్, సయ్యద్ అనార్, సూర్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

CHANGE OF NAME

★K. Ravindar S/o Venkat Reddy (Old Name), H.No. 1-100, Nawabpeta, Chigurumamidi Mandal, Karimnagar Dist, my name was Changed as Kuthuru Ravinder Reddy S/o Venkat Reddy (New Name).
NTK-000

TO-LET

★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217

RENT / LEASE

★అల్లునూర్‌లో పరమిత ఐరిస్ పరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE

★అల్లునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అజాగ్రత్తతోనే విద్యుత్ ప్రమాదాలు

గొల్లపల్లి, ఆగస్టు 2: అజాగ్రత్తతోనే విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాన్స్‌కో డీఈ రాజి రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పొలంబాటలో భాగంగా రైతులు, గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పలు చూచనలు చేశారు. ట్రాన్స్‌కో ఏడీఈ వరుణ్‌కుమార్, ఏఈ దివాకర్ రావు, సబ్ ఇంజినీర్ దామోదర్, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

జగిత్యాల టౌన్, ఆగస్టు 2: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, కళాశాలలో సౌకర్యాల విషయంలో సహకరించాల్సిందిగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, సీనియర్ అధ్యాపకులు చంద్రయ్య, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రమోద్‌కుమార్, డాక్టర్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనగర్‌లో వైద్య శిబిరం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 2: జగ్గసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని ఆత్మనగర్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 56 మందికి పీహెచ్‌సీ వైద్యాధికారి అంజిత్‌రెడ్డి వివిధ పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న ఎనిమిది మంది నుంచి రక్తనమూనాలను సేకరించి, పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపినట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీమొద్దీన్, వైద్యురాలు కృష్ణవేణి, హెచ్‌ఈవో రమేశ్, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

మేడిపల్లి, ఆగస్టు 2: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి మండలం కోనాపూర్‌కు చెందిన మేకల శేఖర్ మేడిపల్లి మండలం కొండాపూర్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో యువతకు గంజాయి విక్రయిస్తున్నాడు. కాగా, మేకల శేఖర్ ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తుండగా కొండాపూర్ శివారులో పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడి వద్ద నుంచి 565 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ప